



వికలాంగులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీ

సెంట్రింగ్ కార్మికుల పనులపై దాడులను సహించం

- మున్సిపల్ సిబ్బందికి సిఐటియు హెచ్చరిక - నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో మున్సిపల్ సిటీ ప్లానింగ్ అధికారుల దాడులకు నిరసనగా కర్నూలు నగర పాలక సంస్థ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఈ ధర్నాకు ఎస్.ఖాజా పాష అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్ ,సిఐటియు నగర నాయకులు ఎం. గోపాల్ మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటన మున్సిపల్ అధికారుల దౌర్జన్యాలకు పరాకాష్ట అన్నారు. చిరంజీవి పార్క్ పక్కన ఉన్న అపార్టుమెంటులో అంజాద్ ఖాద్రి అనే సెంట్రింగ్ కాంట్రాక్టర్ సెంట్రింగ్ పనుల నిమిత్తం రెండవ అంతస్తు స్లాబ్ వేయడానికి సిద్ధం చేసిన సెంట్రింగ్ పోల్స్‌ను శుక్రవారం వీధి రౌడీల్లా మున్సిపల్ సిబ్బంది తొలగించారని, సిటీ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ తమ సిబ్బందితో దౌర్జన్యంగా సెంట్రింగ్ కర్రలను బలవంతంగా తొలగించారన్నారు. సెంట్రింగ్ పలకలను కూలగొట్టారని, అందులో పని చేసే ఇద్దరు కార్మికులకు గాయాలయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండా మున్సిపల్ అధికారులు దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రోడ్లు పార్క్ స్థలాలను ఆక్రమించి పెద్దపెద్ద బిల్డింగులు నిర్మిస్తున్న వారి జోలికి వెళ్లకుండా కూలీ పనులు, సెంట్రింగ్ పనులు చేస్తున్న కార్మికులపై ఇలాంటి దౌర్జన్యాలు చేస్తే భవిష్యత్తులో మున్సిపల్ అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నగర గౌరవ అధ్యక్షులు టి.రాముడు, అధ్యక్ష, కార్యదర్శులు కె.సుధాకరప్ప, ఆర్.నర్సింహులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆటో కార్మికులు, చిన్న వ్యాపారస్తులు, సెంట్రింగ్ కార్మికులను ఇలా అనేక రకాలుగా ఇబ్బంది పెరుతున్నారన్నారు. పని చేస్తున్న కార్మికులను ఇబ్బంది పెడుతూ దాడులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న మున్సిపల్ అధికారులు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తున్నారని, ఇలాంటివి కొనసాగితే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నష్టపోయిన సెంట్రింగ్ కాంట్రాక్టర్‌కు రూ. రెండు లక్షల నష్టపరిహారం చెల్లించాలని, గాయపడిన సెంట్రింగ్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని వారు కోరారు. అనంతరం నగర పాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడుకు వినతి పత్రం అందజేశారు. చిన్న రాముడు మాట్లాడుతూ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం న్యూ సిటి సహాయ కార్యదర్శి జి. ఏసు, నగర అధ్యక్షుడు యస్. అబ్దుల్లా యం .దావీదు, సుధాకర్, సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

పెళ్లి కానుకపై సిఎం దృష్టికి తీసుకెళ్తా

- బోగస్ సర్టిఫికెట్ల కట్టడికి చర్యలు - వికలాంగుల దినోత్సవ వేడుకల్లో కర్నూలు ఎంపీ


ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ పెళ్లి కానుక సాయం మంజూరులో విభిన్న ప్రతిభావంతులకు కొన్ని మినహాయింపులకు సీఎం దృష్టికి తీసుకువెళ్తానని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. కొంతమంది బోగస్ సర్టిఫికెట్లతో లబ్ధి పొందుతున్నారని, అటువంటి వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతులు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ శాఖ సహాయక సంచాలకులు కె.విజయ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ ప్రసంగించారు. ముఖ్యంగా దివ్యాంగులు పట్ల సానుభూతితో కాకుండా బాధ్యతయుతంగా ఉండాలన్నారు. ఈ సమాజంలో 4.1 శాతం విభిన్న ప్రతిభావంతులు ఉన్నారన్నారు. సెన్సారీ పార్క్ కోసం యుటిలైజేషన్ సర్టిఫికేట్ అవసరమని దానిని సాధించే వరకు కృషి చేస్తామన్నారు. తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం ఒక వార్డు కావాలని కోరగా, దానికి సంబంధించి హాస్పిటల్ మేనేజ్మెంట్ సమావేశంలో చర్చిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఎన్నో విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం ఎంపీ సంజీవ్ కుమార్ ఉత్తమ ప్రతిభ , సేవలు అందించిన విభిన్న ప్రతిభావంతులు కుమారి షేక్ జాఫ్రీన్ (సీనియర్ డేఫ్ టెన్నిస్ క్రీడాకారిణి), హిమ గణేష్ (ఓహెచ్, జావెలిన్ త్రో), గోపాలాచారి (వీహెచ్, క్రికెట్), డాక్టర్ ఆర్. బాలిరెడ్డి (సహాయ సంచాలకులు), గోపాల్ (ఉత్తమ సేవలు), కృష్ణుడు (సెక్రెటరీ, దివ్యాంగుల ఉద్యోగుల అసోసియేషన్), కుమారి ఎస్.షహనాజ్, (మల్టిపుల్ డిజేబులిటీ), అంబికా శిశు కేంద్రం సభ్యులకు శాలువాతో సన్మానించారు. ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రంతో పాటు మెమెంటోను బహుకరించారు. 8 టివిఎస్ స్కూటీలు, 6 హెచ్‌పి లాప్‌టాప్స్, ఒక సాంసంగ్ ఎ-12 మొబైల్ ఫోన్, 5 ట్రై సైకిల్స్ అందించారు.

ప్రముఖ సింగర్... మంగ్లీకి ఘన సన్మానం

ప్రజాశక్తి -తుగ్గలి

ప్రముఖ గాయని మంగ్లీని మండల జడ్‌పిటిసి సభ్యులు పులికొండ నాయక్, మాజీ జడ్‌పిటిసి నారాయణ నాయక్, వైసిపి మండల కమిటీ అధ్యక్షులు జిట్టనగేష్ యాదవ్ శనివారం గిరిజన తండాలో ఘనంగా సన్మానించారు. తుగ్గిలి మండలం బసినేపల్లి తండాకు వచ్చిన సందర్భంగా మంగ్లీని వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాయని మంగ్లీ మాట్లాడుతూ వైసిపి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. పల్లెలు పచ్చగా ఉండాలని కోరుకునే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత వైసిపి ప్రజాప్రతినిధుల దేనన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్, వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం మంగ్లీ గ్రామంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మంగ్లీని సన్మానిస్తున్న జడ్‌పిటిసి, మాజీ జడ్‌పిటిసి

వివక్షపై ఉద్యమం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వివక్షపై ఉద్యమానికి కర్నూలు కేంద్రంగా అడుగులు పడ్డాయి. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ముందుగా కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్ నుంచి వేలాది మందితో మహా ప్రదర్శన చేపట్టారు. కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విచ్చేసిన కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. ఈ మహా ప్రదర్శనలో డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్, జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవ సహాయం, ఆనంద్ బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు కె. సురేష్ కుమార్ తో పాటు ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రదర్శనలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ ముందుకు సాగారు. కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు చేతులు పైకి జోడించి ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, కుల వివక్షతను రూపుమాపేందుకు పూనుకుంటున్నట్లు ప్రతిజ్ఞ బూని ముందుకు సాగారు. 'ఇక చెల్లదు... ఇక చెల్లదు... కుల వివక్షత... పోరాడతాం కుల వివక్షత అంతమయ్యే వరకు.. భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలి.. సహించేది లేదు దళితులపై దాడులు దౌర్జన్యాలను' అంటూ నినదించారు. అంబేద్కర్ కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ నిర్వహించారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించారు.



విద్యలో ప్రైవేట్ అడుగులు : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ (విషయం)తో బోధన చేయించాలని ఒప్పందం చేసుకుంది. బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్ను, ప్రత్యేకంగా ట్యాట్లను విద్యార్థులకు అందించనున్నారు. ఈ ట్యాబ్లను తయారు చేసేందుకు శామ్సంగ్ సంస్థకు అప్పగించారు. జిల్లాలో మొదటి విడతగా 4500 ట్యాబ్లను అందించారు. ఒక్కో మండలానికి 180 చొప్పున ట్యాబ్ లు పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.4.50 కోట్ల నిధులను ఖర్చు చేసింది. ఈ ట్యాబ్లో బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్ ఉంటుంది. దీని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బైజూస్ అనేది ఒక ప్రయివేట్ ట్యుటోరియల్ సంస్థ. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. జాతీయ అంశాలను మాత్రమే ఈ సంస్థ ద్వారా బోధన చేస్తారు.

5న నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

- రాయలసీమ గర్జన కోసం వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు
- ఎస్పీ సిద్ధార్థ కౌశల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

డిసెంబర్ 5న కర్నూలు రాయలసీమ గర్జన కార్యక్రమం సంధర్భంగా సోమవారం ఉదయం నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్ళించామని కర్నూలు జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలసీమ గర్జన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి భారీ జనసమీకరణ రానునుండడంతో వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలను కేటాయించామన్నారు. కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశామన్నారు. శ్రీశైలం, నందికోట్కూరు, ఆత్మకూరు నియోజక వర్గాల నుండి వచ్చే వాహనాలు కర్నూలు సి.క్యాంపు మీదుగా వచ్చి కర్నూలు మెడికల్ కళాశాల మైదానంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. డోన్, నంద్యాల, బనగానపల్లి, ఆదోని, పాణ్యం, ఆళ్లగడ్డ, కర్నూలు, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజక వర్గాల నుండి వచ్చే వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా సంతోష్ నగర్ ఫ్లై ఓవర్ జాతీయ రహదారి మీదుగా మామిదలపాడు తుంగభద్ర బ్రిడ్జి జంక్షన్ క్రాస్ నుండి కుడి వైపుకి తిరిగి కర్నూలు నగరంలోనికి చేరుకోవాలన్నారు. కర్నూలు, సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ కళాశాలలో పార్కింగ్ చేసుకోవాల న్నారు. రాయలసీమ గర్జన కార్యక్రమానికి వచ్చే వారి భారీ వాహనాలు అన్నీ కూడా సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసఫ్ కళాశాలలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. కోల్స్ కళాశాల మైదానం, కంట్రోల్‌రూమ్ దగ్గర ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలని చెప్పారు. కళాశాలల నుండి యూనివర్సిటీ నుండి వచ్చే స్టూడెంట్స్ వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్‌ను కేటాయించామన్నారు. ఎస్‌టిబిసి కళాశాల ఎదురుగా ఉన్న రూట్‌లో ఒక రూట్‌లో మాత్రమే వాహనాలకు అనుమతి ఉంటుందన్నారు. సెకండ్ రోడ్ ఎమర్జెన్సీ కోసం ప్రత్యేకించి ఖాళీగా ఉంచామన్నారు. ఎస్‌టిబిసి కళాశాల నుండి రాజ్ విహార్ మీదుగా , గవర్నమెంట్ హాస్పిటల్ వరకు, ఆనంద్ సినిమా హాల్ ముందు వున్న హంద్రీ బ్రిడ్జిని కూడా కేవలం అత్యవసర నిమిత్తం వేళ్ళే వాహనాలు, ఇతర అంబులెన్సు వాహనాల కోసం ప్రత్యేకంగా ఉంచామని తెలిపారు. పార్కింగ్ స్థలాలు ఇవే కాకుండా వాహనాల పరిస్థితిని బట్టి మరోకొన్ని ప్రదేశాలు జడ్‌పి ఆఫీస్ మున్సిపల్ హై స్కూల్ సిఎస్ఐ చర్చిలో కూడా పార్కింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కొన్ని రూట్ల ద్వారా వాహనాల రవాణాను ఉదయము 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిషేదించామని తెలిపారు. అందులో ఓల్డ్ పిసిఆర్ జంక్షన్ నుండి ఎస్‌బిఐ సర్కిల్ వరకు, శ్రీరామ సినిమా హల్ జంక్షన్ నుండి 5 రోడ్స్ జంక్షన్ వరకు, ప్రకాష్ నగర్ బ్రిడ్జి (సెయింట్ జోసెఫ్ కాలేజ్) నుండి ఎస్‌బిఐ సర్కిల్ వరకు, జిల్లా పరిషత్ ఆఫీస్ జంక్షన్ నుండి 5 రోడ్స్ జంక్షన్ వరకు, మౌర్య ఇన్ జంక్షన్ నుండి 5 రోడ్స్ జంక్షన్ వరకు, రైల్వే స్టేషను ముందు నుండి ఐదు రోడ్స్ జంక్షన్ వరకు వాహనాల రాకపోకలను నిలిపివేశామని తెలిపారు. సభకు హాజరయ్యే వారిని తప్ప మిగతావారిని అనుమతించబోమని, దయచేసి ప్రత్యామ్నాయ మార్గాలను వాడుకోవల్సిందిగా ప్రజలను కోరారు.





డిఇఒ వెంకటరంగారెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న సర్పంచి బాలపీర

ఉపాధ్యాయులను నియమించాలి

సర్పంచ్ బాలపీరా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు మండల పరిధిలోని ఈ తాండ్రపాడు గ్రామంలో ఉన్న హైస్కూల్లో ఇంగ్లీషు తెలుగు ఉపాధ్యాయులను నియమించాలని, ఆ గ్రామ సర్పంచి బాలపీర డిఇఒను కోరారు. శనివారం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నూతన విద్యా విధానం అమలులో భాగంగా ప్రైమరీ స్కూల్లో ఉన్న 3,4,5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయడం ద్వారా అక్కడున్న ఉపాధ్యాయులు సరిపోక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విలీనమైన స్కూళ్ల పైన దృష్టి పెట్టి ఉపాధ్యాయులను నియమించాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు.

స్టేషన్లలో కేసులు సంఖ్య తగ్గించాలి : సిఐ


ప్రజాశక్తి -సి బెళగల్

ప్రతి పోలీస్ స్టేషన్లలో ప్రజాకేసులు తగ్గించాలని కోడు మూరు సిఐ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం బెళగల్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను, కేసులను పరిశీలించి మాట్లాడారు. తక్షణ పరిస్కారం చూపి, అత్యవసర కీలకమైన కేసులు మాత్రమే నమోదు చేయాలనీ పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.

పోలకల్‌లో ప్రత్యేక ఓటరు నమోదు తనిఖీ

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని పోలకల్ గ్రామంలో తహసీల్దార్ శివశంకర్ నాయక్ ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన యువతి యువకులకు ఈ ఓటరు నమోదును పక్క డ్బెందిగా చేపట్టాలనీ సంబందించిన సిబ్బందిని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన ముమ్మరం చేయాలని పేర్కొన్నారు.



ఫైళ్లను తనిఖీ చేస్తున్న తహశీల్దార్ శివశంకర్ నాయక్

వికేంద్రీకరణ తోనే అన్ని విధాల అభివృద్ధి

-వ్యతిరేకించే వారికి సీమ గర్జనతోనే సమాధానం
-గర్జన సభకు పలువురు వ్యాపారులు మద్దతు
-కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : రాష్ట్ర అన్ని విధాల అభివృద్ధి కావాలంటే వికేంద్రీకరణతోనే సాధ్యమవుతుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయన జెఎసి చైర్మన్ ఐ.విజయ్ కుమార్ రెడ్డి, క్రెడాయ్ రాష్ట్ర నాయకులు నగరూరు శ్రీ నివాసులు, వైసిపి సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ, మిషనరీ మర్చంట్ అసోసియేషన్ నాయకులు ఐ.అంజిరెడ్డి, బుక్స్ సేల్స్ అండ్ పేపర్ మార్ట్స్ అసోసియేషన్ నాయకులు బద్రి నారాయణ, ఎపి చాంబర్ ఆఫ్ ఎపి ఐఐసి. ఐఎల్ఎ సర్వీస్ సొసైటీస్ నాయకులు జిఆర్‌కె రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ టివి. రమణ ప్రసాద్, షరాఫ్ బజార్ నాయకులు పికె. రాజశేఖర్, మండి బజార్ అండ్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ నాయకులు ప్రసన్న, మాలం శ్రీనివాస్, జిమ్ అసోసియేషన్ ఉమర్ అహమ్మద్ అప్జల్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో న్యాయరాజధానిని ఏర్పాటు చేయడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇది జిల్లా ప్రజల ఆకాంక్షగా ఉందని అన్నారు. వికేంద్రీకరణ అంటే ప్రజల, ప్రాంతం, భవిష్యత్తు తరాల అభివృద్ధి అని పేర్కొన్నారు. వికేంద్రీకరణ ద్వారా ఉద్యోగాలు ఉపాధి పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నారన్నారు. కర్నూలుకు హైకోర్టు ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాలో తమ వ్యాపారాలు లావాదేవీలు మెరుగుపడతాయని, వివిధ వ్యాపార వర్గాల వారు తెలుపుతున్నారన్నారు. న్యాయ రాజధానిని వ్యతిరేకిస్తూ, కేంద్రీకృత పద్ధతిలో అభివృద్ధిని కాంక్షించే చంద్రబాబు నాయుడు మరోసారి సీమకు ద్రోహం తలపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తరతరాలుగా మోసపోయిన సీమ ప్రజలు మరోసారి మోసపోదలుచుకోలేదని న్యాయ రాజధానికే మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రజల ఆకాంక్ష 5వ తేదీన కర్నూలు ఎస్‌టిబిసి కళాశాలలో నిర్వహించనున్న సీమ గర్జన ద్వారా ప్రతిబింబిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్తులో ఆటో కార్మికులు సీమ గర్జన ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అటు నుంచి ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో సీమ గర్జన సభ ఏర్పాట్లను పరిశీలించి సభా ప్రాంగణంలో పలు సూచనలు సలహాలు సిబ్బందికి తెలియజేశారు. అక్కడ మరో ఆటో ప్రచార ర్యాలీ ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ స్టేట్ డైరెక్టర్ ఖాద్రి, వైసిపి జిల్లా కార్యదర్శి ఆది మోహన్ రెడ్డి, వైసిపి మైనార్టీ నాయకులు ఖాద్రి, లక్ష్మన్న నాయుడు, కురవ నగేష్ పాల్గొన్నారు.



ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిబి.శశికళ

న్యాయ రాజధాని సాధించుకోవాలి

ఎపిఎస్‌పి డిసిఎల్ డైరెక్టర్ పిబి శశికళ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాయలసీమ వాసుల హక్కు అయిన న్యాయ రాజధానిని పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపి ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ పిబి. శశికళ అన్నారు. శనివారం విద్యుత్ భవన్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిబి శశికళ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు న్యాయ రాజధాని ఇవ్వాలని అన్నారు. రాయలసీమ వాసులుగా న్యాయ రాజధాని కోసం పార్టీలకతీతంగా మహిళలు చైతన్యం చేసి5వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్టి బీసీ కళాశాలలో జరుగు రాయలసీమ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఒకే చోట రాజధాని ఉంటే పరిశ్రమలు, విద్యాలయాలు అన్ని అక్కడికే చేరి రాయలసీమ తీవ్ర అన్యాయానికి గురైందని చెప్పారు. వికేంద్రీకరణ లేకపోవడం వల్లే రాయలసీమ వాసులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. చంద్రబాబు మాటలు విని ప్రజలు మోసపోవద్దని అన్నారు. రాయలసీమ గర్జన ద్వారా మన సత్తా ఏమిటో చూపించాలని అన్నారు. ఈ సమావేశంలో కర్నూలు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, కార్పొరేటర్ అరుణ, వైసిపి మహిళా విభాగం కార్యదర్శి సుభాషిని ,ఉపాధ్యక్షురాలు నారాయణమ్మలు పాల్గొని మాట్లాడారు.

వైసిపి మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రం సర్వ నాశనం: టిడిపి

చెన్నమ్మ సర్కిల్ వద్ద టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : వైసిపి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తుందని టిడిపి పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. కల్లూరు చిన్నమ్మ సర్కిల్ వద్ద టిడిపి కార్యాలయాన్ని చరిత రెడ్డి, టిడిపి నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కల్లూరు అర్బన్ 35వ వార్డులో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇదేం – ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు చెన్నమ్మ సర్కిల్ మెయిన్ రోడ్‌లో ఇంటింటికీ, పలు వ్యాపార దుకాణాల వద్దకు వెళ్ళి వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ తాను 30 ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నా రాజకీయమే చేశాను కానీ భూ కబ్జాలు సెటిల్‌మెంట్లు దందాలు దౌర్జన్యాలు చేయలేదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు కొందరు తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని డిమాండ్ చేశారు. తన వద్ద తనను విమర్శించిన వారి కబ్జా చరిత్ర మొత్తం ఉన్నదని దాన్ని తేట తెల్లం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. రాజకీయాలలో రాజకీయమే చేయాలి గాని వ్యక్తిగత దూషణలు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెద్దపాడు చంద్రకళాధర్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కేతూరు మధు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, బిసి సెల్ నాయకులు రాంబాబు, అర్బన్ వార్డ్ ఇంచార్జ్ లు శ్రీనివాస రావు, రవి ప్రకాష్‌రెడ్డి, జయన్న, విజయ్ యాదవ్, పవన్, పోలిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు



టిడిపి కార్యాల ప్రారంభిస్తున్న గౌరు దంపతులు

కుడా మాస్టర్ ప్లాన్ విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆంధ్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2017వ సంవత్సరంలో 2599.50 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, నంద్యాల, డోన్ మునిసిపాలిటీలు, బేతంచెర్ల, గూడూరు నగర పంచాయితీలు , కర్నూలు, కల్లూరు, గూడూరు, వెల్దుర్తి, డోన్, ఓర్వకల్, పాణ్యం, బేతంచెర్ల, నంద్యాల మండలాల పరిధి నందలి 117 గ్రామ పంచాయితీల పరిధి మేరకు, ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి ప్రణాళికను కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, కర్నూలు వారు తయారు చేసిన డ్రాఫ్టు మాస్టర్ ప్లాన్‌ను శనివారం కుడా చైర్మన్ కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి, కమిషనర్ ఎ.భార్గవ్ తేజ, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ , వైస్ చైర్మన్, కుడా వారు ప్రజల పరిశీలనకు విడుదల చేశారు. సదరు డ్రాఫ్టు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలపై ఎటువంటి అభ్యంతరాలుగాని, సలహాలుగాని ప్రజల నుండి స్వీకరిస్తామన్నారు. ప్రజలు సదరు డ్రాఫ్టు మాస్టర్ ప్లాన్‌ను కుడా, కర్నూలు కార్యాలయంలో గాని, ఆయా మున్సిపల్ కార్పొరేషన్‌లు, మునిసిపాలిటీలు, నగర పంచాయితీలు, మండల ఎంపిడిఒ కార్యాలయాలలో పరిశీలించుకోవాలని కోరారు. సదరు కార్యక్రమంలో కుడా ప్లానింగ్ అధికారులు బి.విజయ భాస్కర్, సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని


నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

పేదలందరికీ సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం జగనన్న కాలనీలను నిర్మిస్తోందని, ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణ శివారులోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ వాసులకు 5 వేల పైచిలుకు ఇళ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికీ వేయికి పైగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం విధించిన గడువు ముంచుకొస్తుందని, మ్యాన్ పవర్‌ను పెంచుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జగనన్న కాలనీలో తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ సదుపాయం కల్పిస్తామన్నారు. లేఅవుట్ స్థలంలో భీమ్ వర్క్ పటిష్టంగా ఉండాలని తెలిపారు. సిమెంట్ నిల్వలు పెంచాలని, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హౌసింగ్ ఎఇ ఆదినారాయణ ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం


కోసిగిలో...

కోసిగి రూరల్ : జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రంగస్వామి, తహశీల్దార్ రుద్రగౌడ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని జంపాపురం గ్రామంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జగనన్న కాలనీలో నిర్మాణం జరిగేలా అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే 73 పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ ప్రకారం థర్డ్ పార్టీ వారు ఇళ్లు నిర్మించి ఇస్తారని చెప్పారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ దగ్గర అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని, లేకపోతే జాబితా నుంచి పేరు తొలగిస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించి, అధికారుల సమయపాలన, వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, తహశీల్దార్ రుద్రగౌడ్ జగనన్న గోరుముద్దను రుచి చూశారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఎఇ మల్లికార్జున రెడ్డి, విఆర్ఒ యుగంధర్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఖాజా హుస్సేని, హౌసింగ్ సిబ్బంది సోమప్ప, ఈరన్న, ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సప్ప, గ్రామస్తులు రంగారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీమ ప్రజలను మభ్యపెడుతున్న వైసిపి...

- సీమాభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంది - టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి-ఆలూరు


సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

'సీమ గర్జన' అంటూ చేపడుతున్న వైసిపి నాయకులు ప్రజలను మభ్యపెట్టి చిచ్చు పెడుతున్నారని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ విమర్శించారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాడు టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు కర్నూలులో హైకోర్టు బెంచికి తీర్మానం చేశారని తెలిపారు. 22 మంది ఎంపీలున్న వైసిపి నాయకులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బెంచి ఏర్పాటు చేయాలని అన్నారు. రాయలసీమలో ప్రజలకు తాగేం దుకు నీరు లేదని, నీరు ఇవ్వలేకున్నా మద్యం మాత్రం వైసిపి నాయకులు ఏరులై పారిస్తున్నారని విమర్శించారు. యువతకు నిరుద్యోగ భృతి కల్పించలేదని, సీమలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో చాలామంది వలసలు వెళ్లారని, వారికి ఉపాధి కల్పించలేకపోయారని మండి పడ్డారు. వైసిపి ఆడుతున్న రాజకీయ డ్రామాలో యువత పడొద్దని సూచించారు. టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్, వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు నారాయణ, నాగరాజు, కొమ్ము రామాంజి, తిమ్మప్ప, ఎంపిటిసి ఏసప్ప పాల్గొన్నారు.

విషాహారం తిని 22 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని ఎర్రకోట గ్రామానికి చెందిన కురువ నాగేష్, పెద్ద నరసింహులు, కురువ రోగి నరసింహులు, కురువ చంద్రయ్యకు చెందిన దాదాపు 22 గొర్రెలు విష విషపూరిత వరి గడ్డి తిని మృతి చెందాయి. ఈ గొర్రెలను శనివారం వెటర్నరీ ఏడీ సుబ్రమణ్య ఆచారి, వెటర్నరీ డాక్టర్ వెంకట నరేంద్ర పరిశీలించి వాటి నమూనాలను పరీక్ష కోసం ల్యాబ్ పంపించినట్లు తెలిపారు. ఈ గొర్రెలు విలువ

ప్రజల వద్దకే సేవలు...

- గ్రామాల ప్రశాంతతకు కృషి
- రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి- దేవనకొండ


మహిళా లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

రాష్ట్రంలో ప్రజల వద్దకే పాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శనివారం గడపగడపకు వైసిపి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో తన సోదరులు గుమ్మనూర్ శ్రీనివాసులు, నారాయణస్వామితో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలో గీరప్ప కాలనీలో డ్రెయినేజీలు, సిసి రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరారు. గ్రామ సచివాలయానికి మంజూరయ్యే నిధులు వెచ్చించి పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచీ నియోజకవర్గంలో ఎలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించలేదని, గ్రామాల ప్రశాంతతకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈనెల 7న విజయవాడలో జరిగే వైసిపి 'జయహో బీసీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడపత్రికలను విడుదల చేశారు. జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి భర్త ఉమాంబ, ఎంపిటిసి రూపమ్మ, ఎంపిడిఒ గౌరీ దేవి, తహశీల్దార్ సుదర్శనం, ఎపిఒ కృష్ణమూర్తి, ఎపిఎం రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మురళీమోహన్, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, నిజాలురెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, నారాయణరెడ్డి, రాజన్న, ప్రభాకర్ నాయుడు, మధుసూదన్ నాయుడు, చంద్రన్న, నరసింహయ్య స్వామి, గుండు రంగస్వామి, రాము, రామాంజనేయులు పాల్గొన్నారు.

సాయం చేయడం మానవ ధర్మం : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - చిప్పగిరి

మంచి పనులకు సహాయం చేయడం మానవ ధర్మమని జడ్‌పిటిసి విరుపాక్షి తెలిపారు. సాకి బండ గ్రామంలో భవాని మాల ధరించిన స్వాములు పూజా కార్యక్రమం, ఊరేగింపు చేపట్టామని, సహాయం చేయాలని శనివారం జడ్‌పిటిసి విరుపాక్షి ఇంటికి వెళ్లి అడిగారు. వెంటనే స్పందించి స్వాములకు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. విరుపాక్షి మాట్లాడుతూ... మంచి పనులకు తన సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. వెంటనే స్పందించి సహాయం చేసిన విరుపాక్షికి భవాని స్వాములు కృతజ్ఞతలు తెలిపారు.


స్వాములకు విరాళం అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

- పరిష్కారం కాని సమస్యలు

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుంద మండల పరిషత్ సమావేశ భవనంలో మండల పరిషత్ ప్రెసిడెంట్ నూర్జహాన్ బీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఏళ్ల తరబడి పరిష్కారం కానీ రోడ్లు, తాగునీటి సమస్యలపై అసలు ఊసేలేదు. అధికారులు సమావేశం విలువను తుంగలో తొక్కి తమ శాఖ గురించి ప్రస్తావించి 'ఇక మా పని అయిపోయింది లే' అనుకుంటూ సమావేశం పూర్తి కాకపోయినా మధ్యలో లేచిపోయారు. ప్రతి సర్వసభ్య సమావేశంలో అధికారులు మధ్యలోనే వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. ఇలాంటి సంస్కృతికి అధికారులు స్వస్తి చెప్పాలని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. ఏ సమావేశానికి కూడా పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ సమావేశానికి కూడా కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. జిల్లా అధికారులు స్పందించి వచ్చే సర్వసభ్య సమావేశమైనా ప్రజా ప్రయోజనాల కోసం జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎంపిడిఒ దాసు నాయక్, జడ్‌పి వైస్ ఛైర్మన్ కురువ బుజ్జమ్మ, ఎంఇఒ ఈరన్న, ఆర్ఐ దినోజు కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

నిత్యావసర వస్తువులు కొనలేని

- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులురెడ్డి - రెండోరోజూ 'ఇదేం..ఖర్మ'

ప్రజాశక్తి - మంత్రాలయం


మంత్రాలయంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు రెడ్డి


చిప్పగిరిలో మహిళలతో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులను సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని సింగారాజనహళ్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం.. ఖర్మ' చేపట్టారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులపై నాయకులు ప్రజల నుంచి ఆరా తీశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి ప్రతి ఇంటికీ వెళ్లి నిత్యావసర ధరలు పెరుగుదల, వంట గ్యాస్, విద్యుత్ బిల్లుల గురించి ప్రజలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. గోపాల్ రెడ్డి, గంగన్న, అమర్‌నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, చావిడి వెంకటేష్, చంద్ర, లక్ష్మయ్య, హుస్సేని, జగన్నాథ్, విశ్వనాథ్, ఐటిడిపి బృందం చిదానంద, శంకర్ నాయక్, జెట్ వీరేష్, వీరన్న గౌడ్, నరసింహులు, నర్సిరెడ్డి, కాశీం పాల్గొన్నారు. **చిప్పగిరి** మండంలోని దౌల్తాపురం, నంచర్ల, బెల్డోన గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, మాజీ వైస్ ఎంపిపి వెంకటేశులు, ఉపాధ్యక్షులు సతీష్, ఆలూరు కన్వీనర్ అశోక్ యాదవ్, మాజీ కన్వీనర్ కిష్టప్ప, సీనియర్ నాయకులు రఘు ప్రసాద్ రెడ్డి, తిమ్మయ్య, అంపయ్య, సర్పంచులు సావిత్రి, పురుషోత్తం, నాయకులు శివలింగ, దౌల్తాపురం రామాంజిని, గోవిందు పాల్గొన్నారు. **ఆదోని** మండలంలోని 104 బసాపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు సౌదీ రవూఫ్, బసాపురం రామస్వామి, ఫక్రుద్దీన్ సాహెబ్, మాజీ కౌన్సిలర్ రామచంద్రప్ప ఆధ్వర్యంలో 'ఇదేం.. ఖర్మ' నిర్వహించారు. టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్లు సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని వల్లూరు గ్రామంలో 'ఇదేం.. ఖర్మ' నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఆది బసవరాజు గౌడ్, మహేష్ గౌడ్, మారేషా, ముక్కన్న, దేవరాజ్ పాల్గొన్నారు.


ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు


కౌతాళంలో మాట్లాడుతున్న నాయకులు

తుంగభద్ర నదిలో ఒంగోలు యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - మంత్రాలయం



తుంగభద్ర నదిలో సరదా కోసం వెళ్లి యువకుడు గల్లంతైన ఘటన మండలంలోని చెట్నిహళ్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్నేహితుల వివరాల మేరకు... మండలంలోని చెట్నిహళ్లి గ్రామానికి చెందిన అరుణ్ మంత్రాలయానికి చెందిన శ్రీరామ్‌తో కలిసి ఐదుగురు యువకులు బెంగళూరులో పిజి కోచింగ్ తీసుకుంటూ ఒకే రూములో ఉంటున్నారు. చెట్నిహళ్లి గ్రామంలో శుక్రవారం జరిగిన తిక్కస్వామి ఉరుసుకు స్నేహితుడు అరుణ్ ఆహ్వానించగా వారు ఐదుగురు మంత్రాలయం వచ్చారు. శుక్రవారం రాత్రి అరుణ్ ఇచ్చిన విందు స్వీకరించిన వారు తిరిగి మంత్రాలయం చేరుకున్నారు. శనివారం ఉదయం వారిని అరుణ్ వచ్చి మళ్లీ చెట్నిహళ్లి గ్రామానికి తీసికెళ్లారు. బహిర్భూమి నిమిత్తం తుంగభద్ర నది తీరంలోకి వెళ్లిన పల్లెపాటి గోపి (23) నదిలో కాళ్లు కడుక్కునేందుకు వెళ్లారు. అక్కడే చిన్నారులు స్నానాలు చేస్తూ నదిలో స్నానానికి పిలవడంతో తనకు కూడా ఈత వస్తుందని నదిలోకి దిగారు. లోతు ఎక్కువగా ఉండడం ఒక కారణం కాగా నీటి ఉధృతికి కొట్టుకుపోవడంతో భయపడి మునిగి గల్లంతయ్యారు. ఒంగోలు మండలం చేచర్ల గ్రామానికి చెందిన గోపి తల్లిదండ్రులకు మొదటి సంతానం. యువకుని మృతదేహం కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం కూడా గాలింపు చర్యలు కొనసాగుతాయని ఎస్ఐ వేణుగోపాల్ రాజు తెలిపారు.

రామయ్యా.. నోరు అదుపులో పెట్టుకో..! : టిడిపి

ప్రజాశక్తి- దేవనకొండ

వైసిపి జిల్లా అధ్యక్షులు, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, నాయకులు బడిగింజల రంగన్న, మాలిక్ హెచ్చరించారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజకీయ భిక్ష పెట్టిన కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మెప్పు పొందేందుకే కోట్ల కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కోట్ల కుటుంబం జిల్లాకు ఏం చేసిందని ఆరోపించిన రామయ్య జాతీయ స్థాయిలో కర్నూలు ఖ్యాతిని నిలబెట్టింది కోట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. డీలర్ బండలయ్య, మలయ్య, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, రాజగోపాల్ గౌడ్, నాగరాజు గౌడ్, పొట్లపాడు వెంకటేష్, సుభాన్ పాల్గొన్నారు.

శ్రీరామ జట్టుకు జెర్సీలు పంపిణీ

ప్రజాశక్తి - నందవరం

నందవరం గ్రామానికి చెందిన శ్రీరామ క్రికెట్ జట్టుకు టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజుగౌడ్, జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పావతమ్మలు శనివారం జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడాకారులు గెలిచినప్పుడు పొంగిపోక, ఓడినప్పుడు కుంగిపోక గెలుపోటములను సమానంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. గ్రామాల్లోని యువత కూడా ఆటల పోటీల్లో పాల్గొని రాణించాలని తెలిపారు. క్రీడాకారులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. టిడిపి నాయకులు గడ్డం రామన్న, గోవిందు, రెహ్మాన్, పంపయ్య, గడ్డం వెంకటేష్, టీం సభ్యులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

సిఎం సహాయ నిధితో భరోసా

- వైసిపి రాష్ట్ర యువ నేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద కుటుంబాలకు భరోసా అని వైసిపి రాష్ట్ర యువ నేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని భీమా నిలయంలో లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ చేపట్టిన ప్రతి సంక్షేమ పథకమూ లబ్ధిదారులకు వరంగా మారిందని తెలిపారు. మండలంలోని మాలపల్లి గ్రామానికి చెందిన కురువ ఈరన్నకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.24 వేల చెక్కును ఆయన చేతులమీదుగా అందజేశారు. మాలపల్లి సర్పంచి బి.సీతారామిరెడ్డి, ఉప సర్పంచి కె.బీరప్ప, డీలర్ గుండాల ఈరన్న, విఒఎ నరసప్ప పాల్గొన్నారు.

'సీమ గర్జన'ను అడ్డుకుంటాం

- టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఆదోని

రాయలసీమకు అన్యాయం చేస్తూ కపట ప్రేమ ప్రదర్శించేందుకు నిర్వహించే సీమ గర్జనను అడ్డుకుంటామని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు హెచ్చరించారు. శనివారం ఆదోని టిడిపి కార్యాలయంలో నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 5న కర్నూలులో 'రాయలసీమ గర్జన' ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లలో రాయలసీమకు ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతూ రాయలసీమకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు అంశంపై మీనమేషాలు లెక్కిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సూర్య, రాజా రత్నం, నూర్, తుకారాం, నాగరాజు, రాజు ఉన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత

- సమావేశానికి రెవెన్యూ అధికారులు డుమ్మా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయం సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి బడాయి దానం అధ్యక్షత వహించారు. జడ్‌పిటిసి అరుణ, ఎంపిడిఒ గీతావాణి హాజరయ్యారు. ముందుగా ఆయా శాఖల అధికారులు సంక్షేమ పథకాల గురించి వివరించారు. నివేదికలు చదువుతుండగానే పాండవగల్ సర్పంచి ఉమాదేవి సమస్యలపై నిలదీశారు. అధికార, ప్రతిపక్ష నాయకులైన సర్పంచులు, ఎంపిటిసిలు నోరు మెదపలేదు. పాండవగల్ గ్రామంలో నీటి సమస్య ఉందని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ స్తంభాలకు విద్యుత్ తీగలు లాగలేదని ఆమె తెలిపారు. పాఠశాలలో కూడా 6, 7వ తరగతులు గ్రామంలోనే చదువుకునేటట్లు చూడాలని కోరారు. ఉపాధి హామీ చట్టంలో వంద రోజులకు బదులుగా 200 రోజులు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్దహరివనం గ్రామంలో వైద్యులు సమయ పాలన పాటించడం లేదని సర్పంచి రాముడు నిలదీశారు. చాగి గ్రామంలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య ఉందని సర్పంచి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, కింది స్థాయి ఉద్యోగులు కూడా సమావేశానికి హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ శాఖ నుంచి సిడిపిఒ హాజరు కాలేదు. సూపర్‌వైజర్ మాత్రమే హాజరయ్యారు. రెవెన్యూ శాఖ నుంచి అందరూ డుమ్మా కొట్టారు. ఇఒఆర్‌డి జనార్దన్, ఎఒ పాపిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ నాగ మల్లయ్య, ఎంఇఒ శివరాములు, ఎపిఒ చంద్రశేఖర్, పెద్దహరివనం పిహెచ్‌సి వైద్యులు ఇమ్రాన్, వెటర్నరీ వైద్యులు క్రాంతి కుమార్ పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న పాండవగల్ సర్పంచి ఉమాదేవి


మాట్లాడుతున్న ఎంపిడిఒ గీతావాణి

వికలాంగులకు అండగా ఉంటాం


- దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్


ప్రజాశక్తి - నందవరం




నందవరంలో మాట్లాడుతున్న గురురాజ్ దేశాయ్

వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం వారికి అందుబాటులో ఉంటానని, వారికి అన్ని వేళలా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ రావు దేశాయ్ తెలిపారు. శనివారం నందవరంలోని శ్రీమల్లికార్జున దేవాలయ ఆవరణలో ప్రపంచ వికలాంగుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. వికలాంగులు ఎవరో ఏమో అన్నారన్న మాటలను పట్టించుకోకుండా మనోధైర్యంతో పట్టు వీడని విక్రమార్కుడిలా ముందుకు సాగాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను ప్రతి వికలాంగునికీ అందేవిధంగా కృషి చేస్తామని తహశీల్దార్ రఘువీరా, ఎపిఒ వీరన్న, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి తెలిపారు. అనంతరం దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్‌కి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఎఎస్ఐ నీలకంఠప్ప, మాజీ సర్పంచి రామన్న గౌడ్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మిగనూర్ జూనియర్ సివిల్ జడ్జి కె.గురు అరవింద్, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.వేణుగోపాల్ హాజరయ్యారు. అనంతరం వికలాంగ విద్యార్థులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్, బహుమతులు అందజేశారు. గతంలో ఎమ్మిగనూరు పట్టణ సిఐగా పని చేసిన శ్రీధర్ బహుకరించిన ప్రొజెక్టర్‌ను ప్రారంభించారు. ఎంఇఒ ఎం.ఆంజనేయులు, ఐఈసీఓ గోపీనాథ్, అసిస్టెంట్ ఐఈసీఓ సురేష్ రాజు, ఆల్ఫ్రెడ్ రాజు, ఎంఎస్ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ మహేశ్వరీ పాల్గొన్నారు. **ఆస్పరి** జడ్‌పిహెచ్ స్కూల్లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం వికలాంగులకు బహుమతులు అందజేశారు. జడ్‌పిహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు బాబు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని భవిత కేంద్రంలో ఐఆర్‌టి ఉపాధ్యాయులు అనురాధ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ కె.వినోద్ కుమార్ హాజరయ్యారు. స్థానిక వ్యాపారి ప్రసాద్ శెట్టి ప్రతిభ కేంద్రంలోని వికలాంగులకు కొత్త స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, గంజిహళ్లి ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, బస్టాండ్ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ చెన్నకేశవులు పాల్గొన్నారు.




ఎమ్మిగనూరులో పరికరాలు అందజేస్తున్న దృశ్యం



రాష్ట్రస్థాయికి గిరిజన గురుకుల విద్యార్థినులు

ప్రజాశక్తి-ఆలూరు

ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్‌జిఎఫ్ఐ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ క్రీడా సెలక్షన్స్‌లో ఆలూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ పి.జమ్మన్న తెలిపారు. శనివారం విద్యార్థినులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు. అండర్-17 ఖోఖోలో ఎస్.పావని బాయి, టెన్నికాయిట్‌లో బి.మాధవి, హ్యాండ్‌బాల్‌లో పి.రేణుక బాయి, అథ్లెటిక్స్‌లో ఎస్.శిరీష బాయి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నియోజకవర్గస్థాయి నుంచి జిల్లాస్థాయికి వాలీబాల్ అండర్-14 నుంచి పి.ఐశమ్మ, పి.అనూష బాయి, ఆర్.లావణ్య, అండర్-17లో వైకె.శ్రీదేవి, ఎస్.శిరీష బాయి, పి.రేణుక బాయి, బి.మాధవి, ఎస్.పావని ఎంపికయినట్లు చెప్పారు. ఉపాధ్యాయులు రాజేంద్ర, రంగ బాబు, మల్లికార్జున, పరమేష్, విజయ కుమారి, ఉమా మహేశ్వరి, సూర్య ప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ పాల్గొన్నారు.

సీమ గర్జనను జయప్రదం చేయండి

- ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి


మాట్లాడుతున్న ఎంపిపి జూటూరు హేమలత

న్యాయ రాజధాని సాధన కోసం ఈ నెల 5న కర్నూలులో తలపెట్టిన రాయలసీమ గర్జనను జయప్రదం చేద్దామని ఎంపిపి జూటూరు హేమలత మారయ్య కోరారు. శనివారం చిప్పగిరిలో వారు విలేకరులతో మాట్లాడారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుతోనే రాయలసీమకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో మండల ప్రజలు, వైసిపి నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డేగలపాడు సర్పంచి నీలకంఠ, వైసిపి నాయకులు ధనుంజయ పాల్గొన్నారు. **హాలహర్వి**లో వైసిపి మండల కన్వీనర్ భీమప్ప చౌదరి మాట్లాడారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుతోనే రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు. జడ్‌పిటిసి లింగప్ప, సొసైటీ ఛైర్మన్ సీనప్ప, వైసిపి రాజశేఖర్, లక్ష్మణ పాల్గొన్నారు. **దేవనకొండ**లో వైసిపి యువనాయకులు శాంతికుమార్ మాట్లాడారు. ఈనెల 5న కర్నూలు ఎస్‌టిబిసి కళాశాలలో జరిగే 'రాయలసీమ గర్జన' జయప్రదం చేయాలని కోరారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని, హైకోర్టు వస్తే వాణిజ్య, వ్యాపార, రోడ్డు రవాణా కూడా పెరిగి యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో శివరాజ్ కుమార్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కన్నడ సినీ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ సతీ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారితో పాటు సినీ నిర్మాత, దర్శకులు అర్జున్ జన్యకు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.



వివక్షపై ఉద్యమం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వివక్షపై ఉద్యమానికి కర్నూలు కేంద్రంగా అడుగులు పడ్డాయి. కెవిపిఎస్ రాష్ట్ర మహాసభ సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. ముందుగా కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్ నుంచి వేలాది మందితో మహా ప్రదర్శన చేపట్టారు. కుల వివక్ష లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విచ్చేసిన కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగారు. ఈ మహా ప్రదర్శనలో డిఎస్ఎంఎం జాతీయ అధ్యక్షులు కె.రాధాకృష్ణన్, జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవ సహాయం, ఆనంద్ బాబు, జిల్లా మాజీ అధ్యక్షులు కె. సురేష్ కుమార్‌తో పాటు ఆయా జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రదర్శనలో డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ ముందుకు సాగారు. కెవిపిఎస్ నాయకులు, కార్యకర్తలు చేతులు పైకి జోడించి ఈ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని, కుల వివక్షతను రూపుమాపేందుకు పూనుకుంటున్నట్లు ప్రతిజ్ఞ బూని ముందుకు సాగారు. 'ఇక చెల్లదు... ఇక చెల్లదు... కుల వివక్షత... పోరాడతాం కుల వివక్షత అంతమయ్యే వరకు.. భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలి.. సహించేది లేదు దళితులపై దాడులు దౌర్జన్యాలను' అంటూ నినదించారు. అంబేద్కర్ కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సభ నిర్వహించారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించారు.

విద్యలో ప్రైవేట్ అడుగులు :

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ (విషయం)తో బోధన చేయించాలని ఒప్పందం చేసుకుంది. బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్స్‌ను, ప్రత్యేకంగా ట్యాబ్‌లను విద్యార్థులకు అందించనున్నారు. ఈ ట్యాబ్‌లను తయారు చేసేందుకు శామ్‌సంగ్ సంస్థకు అప్పగించారు. జిల్లాలో మొదటి విడతగా 4500 ట్యాబ్‌లను అందించారు. ఒక్కో మండలానికి 180 చొప్పున ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.4.50 కోట్ల నిధులను ఖర్చు చేసింది. ఈ ట్యాబ్లో బైజూస్ సంస్థ తయారు చేసిన కంటెంట్ మెటీరియల్ ఉంటుంది. దీని ఆధారంగా విద్యార్థులకు బోధన చేయాలని ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. బైజూస్ అనేది ఒక ప్రయివేట్ ట్యుటోరియల్ సంస్థ. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లు ఉన్నాయి. జాతీయ అంశాలను మాత్రమే ఈ సంస్థ ద్వారా బోధన చేస్తారు.



సమాజంలో విలేకరులకు ప్రత్యేక స్థానం

- నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ మాబున్నిసా

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పని చేస్తున్నాయని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తున్నారని, సమాజంలో వారికి ప్రత్యేక స్థానం ఉందని నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల మినీ కాన్ఫరెన్స్ హాలులో భారత ప్రభుత్వం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, కేంద్ర క్షేత్ర ప్రచార విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ శివహరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్తా లాప్ ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించడంతోపాటు పథక ప్రయోజన లబ్ధి పొందడానికి పత్రికలు దోహదం చేస్తాయని తెలిపారు. జర్నలిస్టులకు సమాజంలో విశిష్ట స్థానం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు సహాయం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య మాట్లాడుతూ పత్రికా రంగం లేనిదే సమాజం లేదని, సమాజంలోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జర్నలిస్టులు నిష్పక్షపాతమైన వార్తలు రాసినప్పుడే నిజమైన హీరోలని కితాబునిచ్చారు. కరోనా సమయంలో పత్రికల కృషి ప్రశంసనీయమన్నారు. వార్తలు ప్రచురించే ముందు సంబంధిత అధికారుల వివరణ తీసుకుని ప్రచురిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ హెలికెరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు తీసుకెళ్లేందుకు మీడియా పాత్ర కీలకమైందన్నారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పిఎం కిసాన్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన తదితర ప్రభుత్వ పథకాల ప్రచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డిఐపిఆర్ఒ జయరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. సోషల్ మీడియా విశృంఖలత్వంగా పరిణమిస్తున్న కారణంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లకు రేటింగ్ శాతం పెరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథక ప్రయోజన అధీకృత వివరాలు సామాన్య పౌరులకు అందించే కీలక బాధ్యత జర్నలిస్టులదేనని అన్నారు. రామకృష్ణ విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతికూల వార్తల కన్నా అనుకూల వార్తలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. నెగిటివ్ వార్తలు ప్రచురించడం, సమాజానికి హాని కలిగించే విషయాలు రాయడం వల్ల ప్రజలు ఆకర్షితులై నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఏది జరిగినా ముందుండేది పాత్రికేయుడేనని, జర్నలిస్ట్ ఎప్పుడూ హీరోనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పాణికేశ్వర ఆలయాన్ని టిటిడి అధికారులు పరిశీలన

ప్రజాశక్తి - పాణ్యం

చరిత్ర కలిగిన పాణ్యంలోని పాణికేశ్వర స్వామి ఆలయాన్ని టిటిడి అధికారులు శనివారం పరిశీలించారు. టిటిడి డిప్యూటీ ఇఒ గుణ భూషణ్ రెడ్డి ఇఒ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తిరుపతిలో ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో పాణికేశ్వర స్వామి ఆలయ ఆధునీకరణకు, అభివృద్ధికి లిఖితపూర్వకంగా ఇఒకు లెటర్ అందజేశారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఆలయంలోని గర్భగుడి, కోనేరు, గాలిగోపురం ఆధునీకరణకు పరిశీలిస్తున్నట్లు డిప్యూటీ ఇఒ తెలిపారు. పనులకు సంబంధించి ఒక ప్రతిపాదనను తయారుచేసి ఇవ్వనున్నట్లు



చెప్పారు. ఇంజనీర్లు ఎస్టిమేట్లు తయారు చేసిన తర్వాత 25 శాతం దేవాలయం తరపున డిపాజిట్ చేస్తే 75 శాతం టిటిడి నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇఒ లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది తిరుమలయ్య పాల్గొన్నారు.

నవరత్నాల్లో భూ పంపిణీ చేర్చాలి : వ్యకాసం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల్లో భూమి లేని పేదలకు భూ పంపిణీ చేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు. వ్యకాసం 29వ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆయన శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8, 9, 10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఉపాధి కూలి పెంచాలని, అర్హులైన పేదలకు భూ పంపిణీ ప్రధానమైన డిమాండ్లతో మహాసభలో చర్చించి రాబోవు కాలంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాములమ్మ, రమేష్, అచ్చమ్మ, జోసఫ్, సుబ్బన్న, రవి తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను విడుదల చేస్తున్న నాయకులు

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. డోన్ నుంచి రాయల చెరువు వరకు దాదాపు 34 కిలోమీటర్ల మేర రూ. 46 కోట్లతో వేసిన తారు రోడ్డును మంత్రి బుగ్గన శనివారం ప్రారంభించారు. అనంతరం బావిపల్లె క్రాస్ రోడ్ నుంచి సంద్రపల్లి వరకు సుమారు పది కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. సంద్రపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానాలను వంద శాతం పూర్తి చేశారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు గడప వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే వారి వివరాలు సేకరించి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరామరెడ్డి, ఎంపిపి గోకుల్ లక్ష్మి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, దిలీప్ చక్రవర్తి, తహశీల్దార్ మారుతి, ఎంపిడిఒ ఫజల్ రహిమాన్, నాయకులు కమతం భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సీమ సుధాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, వెంకట రెడ్డి, బషీర్, హెచ్ఒ కళ్యాణి, ఎఒ షేక్షావలి, ఎఇ రవికుమార్, ఎపిఒలు రమణ, నర్సిరెడ్డి, ఎంఇఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలతలు మాట్లాడారు. వికలాంగులకు చేయూతనందిస్తూ ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్, ఐఎంఏ, మహిళా విభాగం సంయుక్త నిర్వహణలో వికలాంగుల దినోత్సవం బాలాజీ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న 350 మంది వికలాంగులకు నూతన వస్త్రాలు, దీర్ఘకాలిక జబ్బులకు నెలవారి మందులు, మోటార్‌తో పని చేసే కుట్టు మిషన్ పేద మహిళకు పంపిణీ చేశారు. వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ అనిల్, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల ప్రాథమిక పాఠశాల మెయిన్ హెచ్ఎం అంజనమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ జిలాన్ భాష పాల్గొని మాట్లాడారు. ఐఈఆర్‌టి ఉపాధ్యాయులు నూర్ భాషా, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సోమశేఖర్, హెచ్ఎంలు అంజనమ్మ, శ్రీనివాసుల మాట్లాడారు. ఉపాధ్యాయులు నూర్‌భాషా, మౌలాభి వికలాంగ విద్యార్థులకు ఎంతో మందికి సహకారం అందించారని వారి సేవలను కొనియాడారు. **రుద్రవరం :** సమాజంలో వికలాంగుల పట్ల చిన్నచూపు తగదని ఎంఈఓ వెంకటరామిరెడ్డి, జెడ్‌పిహెచ్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. వికలాంగులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో **(మిగతా 6లో...)**



వికలాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న వికలాంగుల సంక్షేమ సంఘం, లయన్స్ క్లబ్ , ఐఎంఎ మహిళా విభాగం సభ్యులు



బాల అకాడమి పాఠశాలలో వికలాంగుల దినోత్సవం వేడుకలు

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని కాంగ్రెస్ పార్టీ స్టేట్ మైనార్టీ నాయకులు శంసుల్ హక్ హెచ్చరించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా తగ్గినా మనదేశంలో మాత్రం ఆయిల్ ధరలు ఎందుకు తగ్గించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత తరుణంలో డీజిల్, పెట్రోల్ ధరలను రూ. 10 నుంచి రూ.15 వరకు తగ్గించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ కూడా చేయడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు అదుపులోకి రావాలన్నా, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని, అప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బీహార్ రాష్ట్రం పాట్నాలోని పాటలీపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 5 నుండి 9 వరకు జరగనున్న 26వ జాతీయ స్థాయి జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ సెపక్ తక్రా పోటీలకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని సెపక్ తక్రా అసోసియేషన్ చైర్మన్ ప్రజ్ఞ నరసింహారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డలో నవంబర్ 12, 13న జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో నంద్యాల జిల్లా తరుపున పాల్గొని ప్రతిభ కనబరిచిన జయసింహా, శ్రీనివాసులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. క్రీడాకారులను స్థానిక పీడీలు నరసింహ, నాగేంద్ర, దేవేంద్ర, శ్రీనివాసరెడ్డి, బాబు, ప్రతాప్‌లు



జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

వైసిపి నేతలది ప్రజా మోసపూరిత గర్జన : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి నాయకులు చేస్తున్నది రాయలసీమ గర్జన కాదని ప్రజా మోసపూరిత గర్జన అని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి నాయకులు కర్నూలులో పెడుతున్నది రాయలసీమ సింహ గర్జన కాదని, ప్రజా మోసపూరిత గర్జన అన్నారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రజలందరూ రాష్ట్రంలో ఒకే రాజధాని అంటూ ముక్తకంఠంతో చెబుతున్నారని, వైసిపి మాత్రం అధికారాన్ని అడ్డం పెట్టుకొని విద్యార్థులను, మహిళా సంఘాలను, ఉద్యోగులను గర్జనకు రావాలని బెదిరిస్తున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. వైసిపి పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఈ గర్జన చేస్తున్నారని, నాడు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని చెప్పి ఇప్పుడు వికేంద్రీకరణ పేరుతో మాట తప్పుతున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి ఆర్భాటంగా ప్రకటనల కోసం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించి గ్రామాల అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, యువ నాయకుడు కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, బనగానపల్లె పట్టణ అధ్యక్షుదు ఖాసిం బాబు, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, నంద్యాల పార్లమెంట్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, 12వ వార్డు మెంబర్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

మైనారిటీ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రద్దు దారుణం

- బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

మైనారిటీలకు విద్యను దూరం చేసి, వారిని అణిచివేసేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేసిందని, ఇది దారుణమని,బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనారిటీ విద్యార్థి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్ పేర్కొన్నారు. మైనారిటీ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను పునరుద్దించకపోతే కేంద్ర ప్రభుత్వం భరతం పడాతమని హెచ్చరించారు. శనివారం నంద్యాల పట్టణంలోని విద్యార్థి నాయకులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్దుల మైనారిటీ పిల్లలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకుని జిల్లా అధికారుల నుంచి వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర అధికారులు రద్దు చేయడం బాధాకరమన్నారు. గత 20 సంవత్సరాలకు పై నుంచి మైనారిటీ విద్యార్థులలో డ్రాప్ అవుట్ శాతం తగ్గించాలన్న ఉదేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు ఇస్తుందని, ప్రసుత్తం మైనారిటీలకు విద్యను దూరం చేయాలన్న ఉద్దేశ్యంతోనే రద్దు చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసిన ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో మైనారిటీలు కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్, అక్రం బాయ్, సత్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షేక్ రియాజ్

నకిలీ విత్తనాలతో నష్టపోయాం

- ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతుల ఆవేదన

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని ఉప్పలపాడు, మెట్టుపల్లి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంట ఏపుగా పెరిగినా పూత, కాయలు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. శనివారం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాధిత పత్తి రైతులు రహిమాన్, రసూల్‌ఖాన్, రామకృష్ణుడు, చాకలి రాముడు, వర్రా శేషన్న, బెస్త రాముడు స్థానిక విలేకరులతో తమ ఆవేదన వ్యక్తం చేశారు. గంగా కావేరి, అంకుర్ రకం పత్తి విత్తనాలను బనగానపల్లె పట్టణంలోని పవన్ ఫర్టిలైజర్స్ షాపులో కొనుగోలు చేసి సుమారు 11 ఎకరాలలో సాగు చేశామని తెలిపారు. పత్తి చెట్లు మాత్రం వేపుగా పెరిగాయి తప్ప కాయలు రావడం లేదని, కొద్దిగా వచ్చిన కాయలు కూడా రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దుకాణ యజమానికి తెలపగా ఆయన వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం వలన పంట రాలేదని తెలివిగా సమాధానం చెప్పి తప్పించుకుంటున్నాడని వాపోయారు. సంబంధిత వ్యవసాయ అధికారులు పొలంలో సాగు చేసిన పంటలను పరిశీలించి తమకు న్యాయం జరిగేలా చేయాలని అభ్యర్థించారు. పత్తి సాగులో కొందరు కౌలుకు తీసుకుని భూ యజమానులకు ముందుగా డబ్బులు చెల్లించామని, తీరా చూస్తే పంట ఏ మాత్రం రాకపోవడంతో ఎకరాకు సుమారు 50 వేలు దాకా ఖర్చు చేసి నష్టపోయారని చెప్పారు. మరికొందరు బ్యాంకులో బంగారాన్ని తనకా పెట్టి ఆ డబ్బుతో పత్తి పంట కోసం ఖర్చు చేశామని, ప్రస్తుతం బ్యాంకు అధికారులు డబ్బులు చెల్లించాలని అధికారులు నోటీసులు పంపుతున్నారని, పెట్టిన పెట్టుబడులు రాకపోవడం తమకు శాపంగా మారిందనిం ప్రభుత్వం ఆదుకోవాలని, లేకపోతే ఆత్మహత్యే శరణ్యమని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు.

కాయలు లేని పంటను చూపుతున్న రైతు





సాగు చేసిన పత్తి విత్తనాల కవర్లు చూపుతున్న రైతులు



నాడు-నేడు పనులకు భూమి పూజ చేస్తున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి

నాడు-నేడుతో పాఠశాలలకు మహర్దశ : వైసిపి

ప్రజాశక్తి - బనగానపల్లె

నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు అదనపు గదుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు- నేడు పథకం ద్వారా సుమారు రూ.26 లక్షలతో అదనపు గదులు నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లికార్జున నాయక్, ఉపాధ్యాయులు రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దస్తగిరి, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ శివ రాముడు, కాటసాని పుల్లారెడ్డి, బిసి నాయకులు వడ్డే వెంకటేష్, ఎస్‌సి నాయకులు రాంబాబు పాల్గొన్నారు.

వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం సమీపంలో వెలసిన వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు రూ లక్ష నగదు విరాళంగా శనివారం అందజేశారు. రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామానికి చెందిన సింగతల కృష్ణారెడ్డి, దానమ్మ సావిత్రమ్మ దంపతుల కుమారుడు చెన్నకేశవరెడ్డి, సతీమణి శకుంతల చేతుల మీదుగా దేవస్థానం కమిటీ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి, ఉపాధ్యక్షులులింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారిఈడిగ కానాల వెంకట నరసింహులు ఆలయ కమిటీ సభ్యులు ఓబులయ్య, మస్తాన్ రెడ్డి రఘునాథరెడ్డి గురువయ్య శెట్టిలకు నగదును అందజేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న దాతలు


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

లింగ వివక్షపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని తుమ్మలూరు గ్రామంలో లింగ వివక్షపై ధనలక్ష్మి గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో పొదుపు మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మండల వైసిపి నాయకులు జి. రామలింగేశ్వర్ రెడ్డి సర్పంచ్ వి. వరప్రసాదరావు ప్రారంభించారు. గ్రామమంతా పొదుపు మహిళలు ర్యాలీగా తిరిగి నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అమ్మాయిల పట్ల వివక్ష చూపకుండా అబ్బాయిలతో పాటు సమానంగా చూడాలని బాల్య వివాహాలు చేయకూడదని చదువు పట్ల అన్ని విషయాలలో అబ్బాయిలతో పాటు అమ్మాయిలను కూడా సమానంగా చూడాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం అమ్మాయి ల పట్ల వివక్షత చూపరాదని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : వ్యకాసం

ప్రజాశక్తి - పగిడ్యాల

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, వ్యకాస కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శనివారం పగిడ్యాలలో మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ పెరుమాళ్ళ శేషన్న చేతుల మీదుగా వ్యకాస రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ మాట్లాడారు. ఈనెల 8,9,10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగు 29వ వ్యకాస రాష్ట్ర మహాసభలను అత్యధిక సంఖ్యలో కార్మికులు,కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ రాష్ట్ర మహా సభలకు మాజీ ఎంపి బృందాకరత్,ఆల్ ఇండియా ఆధ్వర్య కార్యదర్శులు విజయరాఘవన్, బి వెంకట్ హాజరవుతన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. **కొత్తపల్లి** : వ్యకాసం మహాసభలను జయప్రదం చేయాలని ఏపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, కొత్తపల్లి మండల అధ్యక్షులు నరేష్, సహాయ కార్యదర్శి ప్రసాద్ కోరారు. శనివారం మండలంలో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహాసభలలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న భూమి, ఉపాధి హామీ పథకం, ఇళ్ల స్థలాలు, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు తదితర సమస్యలపై చర్చించి రానున్న కాలంలో సమస్యల పరిష్కారం కోసం పోరాట కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అశోక్, భాస్కర్, చిన్న పుల్లయ్య, యోహాన్, నక్క గోపాల్, వెంకటేశ్వర్లు, జ్ఞాన వర్ధం, తదితరులు పాల్గొన్నారు.


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న నాగిరెడ్డి, వ్యకాసం నాయకులు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వ్యకాసం నాయకులు


ట్రోఫీని అందజేస్తున్న దృశ్యం

రాయలసీమ జోనల్ స్థాయి పోటీలకు ఆళ్లగడ్డ విద్యార్థులు

- విజేతలను అభినందించిన మండలి విప్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

జగనన్న క్రీడా సంబరాలను పురస్కరించుకొని నంద్యాల జిల్లాలో గత నెల 29, 30వ తేదీలలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గం క్రికెట్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా గెలిచిన జట్టును శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డిలు అభినందించారు. ఈ జట్టుకు రాయలసీమ జోనల్‌లో పాల్గొనేందుకు అవసరమైన రవాణా ఖర్చులను సమకూరుస్తామని వారు హామీ ఇచ్చారు. ఇందుకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నియోజకవర్గ వాలీబాల్ జట్టు కూడా జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఆళ్లగడ్డ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, దాదా పీర్, నరసింహులు, బాబు, ప్రతాప్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఈనెల 27, 28 తేదీలలో నంద్యాలలో జరిగే రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే భాస్కర్ రెడ్డి, సిఐటియు టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ సభ్యుల సమావేశం సిఐటియు టౌన్ అధ్యక్షురాలు ఆర్ జయ అధ్యక్షతన జరిగిింది. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి, గోపాలకృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లకు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీస వేతనం కరువైందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరం కావస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులకు కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలే దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానా లపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, నాగన్న, అంగన్వాడి వర్కర్స్ మదర్ బి, రాజేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు నజురునిస, అమ్మదు హుస్సేన్, మహేశ్వరమ్మ రమణ ఎస్ ఉస్మాన్ బాష, నాగేశ్వరరావు, భాస్కర్, రామకృష్ణ, మాబాష కార్మికులు పాల్గొన్నారు.




తనిఖీ చేస్తున్న ఈ ఆర్ వో రవీంద్రారెడ్డి

పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారి తనిఖీ

ప్రజాశక్తి - వెలుగోడు

పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను, సచివాలయాలను ఈఆర్వో (ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ ఆఫీసర్) రవీంద్రారెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాసులతో కలిసి తనిఖీ నిర్వహించారు. శనివారం పట్టణంలోని సచివాలయం 4, ఇందిరానగర్ కాలనీ 115 బూతులో విధులకు హాజరుకానందున ఇంజనీరింగ్ అసిస్టెంట్ జంబులయ్యకు మెమో జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈయన వెంట గుంతకందాల విఆర్ఓ జబీవుల్లా, అన్వర్, చక్రి ఉన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో రామాలయానికి నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి : సిపిఐ

ప్రజాశక్తి - బేతంచెర్ల

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ బేతంచెర్ల మండల కార్యదర్శి వై. భార్గవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బనగానపల్లె రోడ్డులో గల జగనన్న కాలనీ సిపిఐ ఏఐటీయూసి, నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికలకు ముందు ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. నిర్మాణానికి అనువుగా లేని ప్రాంతాలను ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి పట్టా తీసుకున్నవారు కచ్చితంగా నిర్మించుకోవాలని లేనిపక్షంలో పట్టాలు తిరిగి ఇవ్వాలని హుకుం జారీ చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి తిరుమలేష్, దస్తగిరి, పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రదీప్, విజయ్, శరత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి: ఏపీటీఎఫ్

ప్రజాశక్తి - గడివేముల

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగరి శ్రీనివా సులు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సాంబశివుడు పేర్కొన్నారు. శనివారం గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా మూడో తేదీ వచ్చిన జీతాలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా స్పందించి ఒకటో తేదీన జీతాలు చెల్లించేటట్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎస్. మహబూబ్ బాషా, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ. నాగన్న , మానపాటి రవికుమార్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వైసిపి ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతుంది

- డోన్ టిడిపి ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్



పరిపాలనలో పూర్తి వైఫల్యం చెందిన సీఎం జగన్ వికేంద్రీకరణ పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఎన్నికల్లో లాభపడాలని చూస్తున్నారని వైసిపి కుట్రలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డోన్ టిడిపి ఇన్‌ఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి సూచించారు. అభివద్ధి వికేంద్రీకరణ అని చెప్పుకుంటున్న వైసిపి మూడున్నర ఏళ్లుగా సీమ ప్రజలకు ఏం న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటన విజయవంతం కావడం జీర్ణించుకోలేని వైసిపి నాయకులు సీమగర్జన అంటూ నానా హడావిడి, యాగి చేస్తున్నారని అన్నారు. సాక్షాత్తు వైసిపి ప్రభుత్వం లాయర్ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయడం లేదంటూ సుప్రీంకోర్టుకు వివరణ ఇస్తూ, గర్జనల పేరిట ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు.

హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి నందికొట్కూరు

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, వెంటనే పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది, డివిజన్ కన్వీనర్ మద్రిస్వామి అన్నారు. శనివారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిరసన తెలిపి, డిప్యూటీ తహాశీల్దార్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు. సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు వెంటనే సన్న బియ్యం సరఫరా చేయాలని లేని పక్షంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేసి అనంతరం సీఎం ఆఫీస్ కూడా ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మహేంద్ర, కాజ, శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ వర్ధంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ వర్ధంతి వేడుకలు శనివారం నాడు ఆత్మకూరు పట్టణంలోని ఇంద్ర నగర్ కాలనీలో పిఈటి పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హాకీ క్రీడలో రాణించడానికి ధ్యాన్ చంద్ ఎంతో కృషి చేశారని పుల్లయ్య అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, కాలనీ ప్రజలు హాజరయ్యారు.

- మండలి విప్, ఎమ్మెల్యే
- 5న రాయలసీమ గర్జన
- పోస్టర్లు విడుదల
- విజయవంతం చేయాలని పిలుపు

సీమ గర్జనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాయలసీమ హక్కుల సాధన కోసం ఈనెల 5న కర్నూలులోని ఎస్‌టిబిసి కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రాయలసీమ గర్జనను విజయవంతం చేయాలని శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో రాయలసీమ గర్జన పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు రాజధానిని కర్నూలు నుండి కోల్పోయామని, దాని ఫలితంగా ఆరు దశాబ్దాలుగా అభివృద్ధి అవకాశాలు కోల్పోయామన్నారు. శ్రీబాగ్ ఒడంబడిగా ప్రకారం కర్నూలు రాజధానిగా ఉండాల్సి ఉందని, ఇన్నేళ్ల తర్వాత న్యాయ రాజధానిగా మారే అవకాశం వచ్చిందన్నారు. వికేంద్రీకరణతో సుపరిపాలన సాధ్యమని, మూడు రాజధానులతో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రాజధాని కోసం జరుగుతున్న కార్యక్రమానికి మన ప్రాంతం నుండి కూడా పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. అలాగే బీసీల గర్జన కూడా ఈనెల 7న విజయవాడలో పెద్ద ఎత్తున జరుగుతుందని, ఆ కార్యక్రమానికి ఈ ప్రాంతం నుండి బీసీ సోదరులు అందరూ తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బీసీ గర్జన పోస్టర్లను వారు విడుదల చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.వరలక్ష్మి, బిసి నాయకులు పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** ఈ నెల 5వ తేదీ కర్నూలులోని ఎస్‌టిబిసి కాలేజీ గ్రౌండ్‌లో జరిగే రాయలసీమ గర్జనను విజయవంతానికి నంద్యాల జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని వికేంద్రీకరణ నంద్యాల జెఎసి సభ్యులు కోరారు. జెఎసి కన్వీనర్ పెద్ది శ్రీనివాసులు, కో కన్వీనర్ శేక్ రసూల్ ఆజాద్, సభ్యులు మాట్లాడారు. **బనగానపల్లె రూరల్ :** సాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే పరిపాలన వికేంద్రీకరణ చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూల్‌లో హైకోర్టు రాజధాని ఏర్పాటు చేయాలని ఈ నెల 5న జరగబోతున్న రాయలసీమ గర్జనకు ప్రజలు తరలి రావాలని కోరారు. అలాగే ఈ నెల 7న విజయవాడలో జరిగే బిసి గర్జనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బిసి సోదరులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. నాయకులు సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, జిటి.వెంకటరామిరెడ్డి, డీలర్ శ్రీనివాసులు, కుమ్మరి సురేషు, గౌండా నాగరాజు, చాకలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కర్నూలు ఎస్టీ బీసీ కళాశాలలో జరిగే రాయలసీమ గర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న జరగబోయే రాయలసీమ గర్జనలో ప్రతి ఒక్క రాయలసీమ వాసి గొంతు కను వినిపించాలని కోరారు. చింతలాయంపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ యాదవ్, కలవటాల తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** రాయల సీమలో హైకోర్టు ఏర్పాటు పాలకుల భిక్ష కాదు.. అది రాయలసీమ హక్కు అని పలువురు రాయలసీమ నాయకులు, రాజకీయ నేతలు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన కర్నూల్ పట్టణంలో జరగనున్న రాయలసీమ గర్జనను విజయవంతం చేయాలని శ్రీశైలం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో రాయలసీమ గర్జన పోస్టులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు శివ శంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రాజమోహన్ రెడ్డి, పుల్లారెడ్డి, సయ్యద్మీర్, అంజాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమలో హైకోర్టు కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు డిసెంబర్ 5న చలో కర్నూలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో రాయలసీమ గర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా రాయలసీమలో హైకోర్టు కోసం ఈనెల 5న జరగబోయే రాయలసీమ గర్జనకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కర్నూల్ ఎస్‌టిబిసి కాలేజ్ ఆవరణంలో ఉదయం 10 గంటల కార్యక్రమం ప్రారంభమైన ఆయన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయబ్, వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డి, కురువ శీను, శాలి బాషలు పాల్గొన్నారు. **పాములపాడు :** రాయలసీమ గర్జన విజయవంతం చేయాలని మండల వైసిపి నాయకుడు టిఎస్ఆర్ కంపెనీ యజమాని నాగరాజు కోరారు. శనివారం పాములపాడులో రాయలసీమ గర్జన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. మైనార్టీ నాయకులు మెహబూబ్ బాష, బత్తిని చరణ్ కుమార్, అనిల్, మధు, వెంకటేష్ పాల్గొన్నారు. **పగిడ్యాల :** ఈ నెల 5వ తేదిన కర్నూలు ఎస్‌టిబిసి గ్రౌండ్‌లో జరుగు రాయలసీమ గర్జన విజయవంతం చేయలని జెడ్పిటిసి పుల్యాల దివ్య, ఉమ్మడి జిల్లా ఖోఖో చైర్మన్ పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న పిలుపునిచ్చారు. శనివారం పగిడ్యాలలో పుల్యాల నాగిరెడ్డి నివాసంలో గోడ పత్రిక అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, భూషిరెడ్డి, రామకృష్ణ, దేవారాజు,జంబులయ్య పాల్గొన్నారు.



రాయలసీమ గర్జన పోస్టర్ ను విడుదల చేస్తున్న మండలి విప్, ఎమ్మెల్యే


మాట్లాడుతున్న వైయస్సార్ మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి


ఆత్మకూరులో..


పోస్టర్‌ను విడుదల చేస్తున్న బిసి సంఘం నాయకులు

బిసిల సంక్షేమానికి పెద్దపీట

- సదస్సు విజయవంతం చేయాలని పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-డోన్ : బిసిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. వైసిపి కార్యాలయంలో బిసిల సదస్సు పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 7న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో బిసిల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 75 వేల మంది బిసిలు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. డోన్ నియోజకవర్గం నుండి బిసి నాయకులు సదస్సుకు తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బిసిలకోసం ఎన్నికల ముందు ఏలూరులో నిర్వహించిన బిసి డిక్లరేషన్ సదస్సులో చేసిన తీర్మానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. బిసి సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. 139 బిసి కులాలను ఆదుకునేలా చర్యలు చేపట్టారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం బిసిల కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన అంశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ టిఇ.చిన్నకేశవయ్య గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైస్ చైర్మన్ ఎస్ఎండి. జాకీర్ హుస్సేన్, 13వ వార్డ్ కౌన్సిలర్ టిఇ.దినేష్ గౌడ్, వైసిపి నాయకులు పోస్ట్ ప్రసాద్,వైసిపి బిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రోజు పాఠశాలలో ప్రార్థన తప్పనిసరి : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రతి రోజు పాఠశాల ప్రారంభానికి ముందు ప్రార్థన తప్పని సరిగా చేయించాలని ఉపాధ్యాయులుకు సూచించారు. శనివారం పగిడ్యాల ఉదయం ప్రత్యేక ఎంపిపి పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. ప్రార్థనలో వందేమాతరం,మా తెలుగు తల్లికి మల్లేపూదండ, జనగనమన రాగయుక్తంగా పాడలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల హాజర్ శాతన్ని తనిఖి చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - నందికొట్కూరు

బైక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం నందికొట్కూరు పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలు.. నందికొట్కూరు ఏబిఎం పాలెంకు చెందిన బోరెల్లి నాగమణి(23)కి ఆరోగ్యం బాగా లేకపోవడంతో చికిత్స కోసం భర్త యువరాజ్‌తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై బయల్దేరింది. అగాపే చర్చి సమీపంలోకి రాగానే నాగలూటి గ్రామం వైపు నుంచి అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగమణి తలకు తీవ్ర గాయాలయ్యాయి. నాగమణిని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతిరాలి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ హరికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కారు బోల్తా - నలుగురికీ తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని నగళ్ళపాడు సమీపంలో 40 వ జాతీయ రహదారిపై అదుపు తప్పి కారు బోల్తా పడ్డ ఘటనలో తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌కు చెందిన నలుగురు శనివారం తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మహబూబ్‌నగర్‌కు చెందిన యువకులు టిఎస్ 06ఎఫ్ఈ 8649 నెంబర్ గల కారులో భావన, హారిక, మణికుమార్,సాయివర్ధన్‌లు తిరుమలకు దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా నగళ్ళపాడు సమీపంలోకి చేరుకోగానే భవనాసి వంతెన వద్ద కారు వేగం అదుపు చేయలేక100 అడుగుల మేర పల్టి కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. గాయపడ్డ వారిని టోల్ ప్లాజా అంబులెన్స్ లో ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మూడు రాజధానులకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి - చాగలమర్రి

మూడు రాజధానులకై చాగలమర్రిలోని చైతన్య భారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శనివారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున రావు ప్రారంభించారు. స్థానిక ముత్యాలపాడు బస్టాండు వద్ద మానవహారం నిర్వహించారు. ర్యాలీలో ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

5వ పేజీ తరువాయి..

ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డిసేబుల్ సెకండరీ స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు గురునాథం పాల్గొన్నారు. **పాణ్యం:** అంగ వైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదు అని ఎంఇఒ కోటయ్య నాయక్ అన్నారు. భవిత సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంఆర్‌సిలు శ్రీహరి, రాజశేఖర్, సిబ్బంది నాగరాజు, సుభాన్, స్టేట్ బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు. **డోన్ :** వికలాంగుల పట్ల వివక్షత చూపరాదని మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని భవిత సెంటర్ నందు మండల విద్యాధికారి ఏ.ప్రభాకర్ అధ్యక్షతన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనరికపు దగ్గరి సంబంధం ఉన్నవారు వివాహాలు చేసుకొనకుండా ప్రజల్లో చైతన్యం చేస్తే దివ్యాంగుల జననాలు చాలా వరకు అరికట్టవచ్చు అన్నారు. సదరం సర్టిఫికెట్లు ఉన్నవారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులు రోటరీ క్లబ్ అధ్యక్షులు దశరథరామిరెడ్డి, మాజీ అధ్యక్షులు జింకల కృష్ణ, రోటరీ క్లబ్ ఫౌండర్ రాజా విజయ్ కుమార్‌లు దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ రోటరీ క్లబ్ తరఫున ఎటువంటి సహాయ సహకారాలైన దివ్యాంగులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రోటరీ క్లబ్ తరఫున దివ్యాంగులకు ఆపిల్ పండ్లను అందించారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి, వివిధ పోటీలలో గెలుపొందిన పాల్గొన్న దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ పి. మధుబాబు,రాణి,స్కూల్ అసిస్టెంట్ ఐఈడిస్ స్.మునిరాజ్,సిఆర్పిలు శ్రీలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, రామాంజనేయులు, ఘనమద్దయ్య, శ్రీరాములు,ఎంఐఎస్ చిరంజీవి, డేటాఎంట్రీ ఆపరేటర్ ఎల్లకృష్ణ, అకౌంటెంట్ దామోదర్ రెడ్డి, పిటిఐలు పుష్పలత,సర్వస్వతీ దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూర్ వికలాంగత్వం శాపం కాదు లోపం మాత్రమేనని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, శ్రీరామ థియేటర్ యజమాని ఎం.రామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో 1983 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కృత్రిమ అవయవ పరికరాలను వికలాంగులకు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని ఫైజున్నిసాబేగం, పూర్వ విద్యార్థులు సిరి గౌడ్, కాలిద్, కేదారేశ్వరప్ప, ముర్తుజావలి, చింతా లక్ష్మీనారాయణ, జార్జ్ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రతి ఒక్కరు వికలాంగుల సాధికారతకు తోడ్పడాలని ప్రధానోపాధ్యాయుడు కోటయ్య అన్నారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించినారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు హెచ్ఎం కోటయ్య,ప్రత్యేక విద్య పాఠశాల సహాయకులు భవాని బహుమతులను అందజేసారు. అలాగే భవిత కేంద్రంలో ఐఈఆర్‌టి మారన్న ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరిపారు. **పగిడ్యాల :** పగిడ్యాల భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఇఒ సుభాన్ హాజరై మాట్లాడారు. ప్రతి బుధవారం భవిత కేంద్రంలో పిహెచ్‌డి క్యాంపు నిర్వహిస్తున్నారన్నారు. కార్యమంలో స్కూల్ అసిస్టెంట్ పక్కిర్‌సాహెబ్, ఐఇఆర్‌టిఎస్ రామకృష్ణయ్య, అరుణకుమారి, అయ్యా రేణుక పాల్గొన్నారు. **వెలుగోడు :** వికలాంగత్వం శరీరానికే కాని మనసుకు కాదని ఎంపీపీ రమేష్, సర్పంచి జయపాల్, ఎంఈఓ బ్రహ్మం నాయక్ అన్నారు. పట్టణంలోని క్రాంతి వికలాంగుల పాఠశాలలో మండల వికలాంగుల అధ్యక్షులు రవూఫ్, కార్యదర్శి ఇంతియాజ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ అధికారి ఉమర్, లిటిల్, బృందావనం పాఠశాల కరస్పాండెంట్ లు ఇమ్మానియల్, ఫయాజ్ అలి ఖాన్, ఎంపీటీసీలు చికెన్ బాబు, రాజేష్, మదీనా షంషీర్, క్రాంతి వికలాంగుల పాఠశాల యాజమాన్యం షరీఫ్, జాకీర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** వికలాం గులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బేతంచెర్ల మండల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయం నందు వికలాంగుల నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటే శ్వర్లు,కౌన్సిలర్ ఇబ్రహీం, రామచంద్రుడు మాజీ వైస్ ప్రెసిడెంట్ కాజా ఎద్దులన్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.ర్యాలీ నిర్వహించారు. **బనగానపల్లె :** పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భవిత సెంటర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు,



డోన్: కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యులు


నందికొట్కూరులో..


బేతంచెర్లలో..


పగిడ్యాలలో..